# నవభూమి హైదరాబాద్

28 ఏప్రిల్,2025 సోమవారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in




## కేసీఆర్ ఫ్యామిలీకి రూ. వేలాది కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి



**హైదరాబాద్, ఏప్రిల్ 27, (నవభూమి ప్రతినిధి) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మనసంతా విషం నింపుకుని.. పదేపదే కాంగ్రెస్ పార్టీని విలన్‌లా చిత్రీకరిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఎల్కతుర్తి బహిరంగ సభ వేదిక పై నుంచి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కార్‌తోపాటు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరి . తెలంగాణకు కాంగ్రెస్ పార్టీనే విలన్ అని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి ఆదివారం హైదరాబాద్‌లో స్పందించారు. తమ ప్రభుత్వం ఏమైనా పొరపాట్లు చేసి ఉంటే చెప్పొచ్చునన్నారు. కేసీఆర్ ఏమైనా మంచి సూచనలు ఇస్తారనుకున్నామని తెలిపారు. కానీ కేసీఆర్‌లో ఉక్రోషం తప్ప వేరేమీ కనిపించ లేదన్నారు. కేసీఆర్ వల్లే ధనిక రాష్ట్రం కాస్తా అప్పులపాలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులున్నా తమ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణను కొల్లగొట్టి లూటీ చేశారు కాబట్టే కేసీఆర్ ఓడిపోయారు ఆరోపించారు. కేసీఆర్ చేసిన పనులు అసెంబ్లీ సాక్షిగా చెబుదామనుకున్నాం.. కానీ కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని ఈ సందర్భంగా పొంగులేటి గుర్తు చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. అభివృద్ధితోపాటు ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని చెప్పారు. ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్‌పై కేసీఆర్ విమర్శలు చేశారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల పట్ల కేసీఆర్ మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. వరి వేస్తే ఉరే అన్నది మీరు కాదా అంటూ కేసీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సూటిగా ప్రశ్నించారు. తమ మంచి పాలన చూసి కేసీఆర్ తట్టుకోలేకపోతున్నారని వ్యంగ్యంగా అన్నారు. తమ ప్రభుత్వంలో సర్పంచ్‌లు రూపాయి పని కూడా చేయలేదు..ఆ సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వని పాపం బీఆర్ఎస్‌దేనని పొంగులేటి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబానికి వేలాది కోట్ల రూపాయిల ఆస్తులు ఎలా వచ్చాయంటూ ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేతను పొంగులేటి నిలదీశారు.

## ఈఎన్‌సీ హరి రామ్‌కు 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్ ఏప్రిల్ 27, (నవభూమి ప్రతినిధి) :** కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసాయి. అనంతరం పోలీసులు ఆయనను అర్ధరాత్రి సమయంలో జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్స్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం అరెస్టు అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర షోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు శనివారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి. బొమ్మలరామారంలో ఆరు ఎకరాలలో ఫామ్‌హౌస్, మామిడి తోట, కొత్తగూడెంలో నిర్మాణంలో ఉన్న భవనం, కుత్బుల్లాపూర్, మిర్యాలగూడలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఇక, బీఎండబ్ల్యూ సహా రెండు కార్లు, ఉన్నాయి. ఇవే కాక, బం ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను కూడా గుర్తించారు. ఆయా ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో భారీగా ఉంటుందని పేర్కొంది. సోదాలు కొనసాగుతున్నాయని, హరిరామ్ ఆస్తుల చిట్టా మరింత పెరిగే అవకాశముందని ఏసీబీ పేర్కొంది. కాగా, హైదరాబాద్, షేక్‌పేటలోని ఆదిత్య టవర్స్‌లో హరిరామ్ నివసిస్తున్న ఇంట్లో సోదాలు చేసిన అధికారులు.. అక్కడి కంప్యూటర్లు, లాప్‌టాపలను పరిశీలించారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. హరిరామ్ భార్య అనిత ఇరిగేషన్ విభాగంలో డిప్యూటీ ఈఎన్‌సీగా పనిచేస్తున్నారు. దీంతో ఏసీబీ అధికారులు ఆమెను కూడా ప్రశ్నించినట్టు తెలిసింది. ఇక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎదురుగడ్డ గ్రామం.. హరిరామ్ స్వగ్రామం. ఎదురగడ్డలోని హరిరామ్ నివాసంతోపాటు ఆయన బంధువుల ఇంట్లో ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలోని బృందం సోదాలు చేసింది. నిజానికి, ఏసీబీ దాడులు జరుగుతాయనే సమాచారం చాలా రోజుల నుంచే ఉండడంతో హరిరామ్ ఇప్పటికే జాగ్రత్తలు తీసుకున్నారని, చాలా ఆస్తులు బినామీల పేర్లతో పెట్టారని సమాచారం.

## తెలంగాణ తల్లి, ప్రొ.జయశంకర్ విగ్రహాలకు కేటీఆర్ నివాళి



**హైదరాబాద్ ఏప్రిల్ 27, (నవభూమి ప్రతినిధి) :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్ వద్ద తెలంగాణ తల్లి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆయన ఘనంగా నివాళు లుర్పించారు. పార్టీ జెండాను ఎగరవేశారు. అలాగే జలదృశ్యం వద్ద ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గన్ పార్కు వద్ద అమరవీరుల స్థూపం, ట్యాంక్ బండ్ ప్రొఫెసర్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కేటీఆర్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానానికి స్ఫూర్తి, మూలస్తంభాలని 25 ఏళ్ల ప్రస్థానానికి, వీరి స్ఫూర్తితో పాటు కేసీఆర్ అందించిన నాయకత్వమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. 25 ఏళ్ల క్రితం, ఇదే ప్రాంతంలో జలదృశ్యంలో, కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పురుడు పోసుకుందని అన్నారు. ఆనాడు ఒకరితో ప్రారంభమైన పార్టీ ప్రస్థానం, లక్షల మందితో బలోపేతమై, తెలంగాణను సాధించిందని అన్నారు. పార్టీ పుట్టిన జల దృశ్యం స్థలంలో పార్టీ రజతోత్సవ సంబురానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గులాబీ జెండాకు ఏ గడపా దొరకని కాలంలో తన గడపను ఇచ్చి, కొండంత అండగా నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీకి వినమ్ర నివాళి అంటూ వ్యాఖ్యానించారు. మా పార్టీ కి, ఆనాడైనా ఈనాడైనా, తెలంగాణనే ఏకైక ఎజెండా అని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ప్రగతి కోసం నిరంతరం పాటుపడుతోందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ తలవంచి వినమ్ర నివాళులు అర్పిస్తున్నామన్నారు. 25 సంవత్సరాలు నిండి, అమరవీరుల ఆశీస్సులతో పాటు, పెద్దల ఆశీర్వాదాలతో, మరో 25 సంవత్సరాలు తెలంగాణ సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నామని కేటీఆర్ అన్నారు. రజతోత్సవ సభ కాగా వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ సోమవారం జరుగుతుంది. 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న అప్పటి టీఆర్ఎస్.. నేటి బీఆర్ఎస్.. దీంతో సిల్వర్ జూబ్లీ పేరుతో బహిరంగ సభను బీఆర్ఎస్ నిర్వహిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోకసభ ఎన్నికల్లో ఘోర ఫలితాలను చవి చూసిన బీఆర్ఎస్.. వరంగల్ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్నారు. సభకు లక్షల సంఖ్యలో జనాలను తరలించటానికి బీఆర్ఎస్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 5గంలకు సభ ప్రారంభంకానుంది. సాయంత్రం 6 గంటల తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం ఉంటుంది. గత 17 నెలలుగా ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్.. ఈరోజు సభలో ఏం మాట్లాడబోతున్నారనేది రాజకీయంగా ఆసక్తి నెలకింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన టార్గెట్‌గా కేసీఆర్ మాట్లాడే అవకాశముంది. రైతాంగ, ప్రజా సమస్యలపై సభలో కేసీఆర్ గళమెత్తనున్నారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును కేసీఆర్ ఉచ్చరించలేదు.

## ఓరుగల్లు సభకు తరలివెళ్ళిన బీఆర్ఎస్ శ్రేణులు

- మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 27:** ఓరుగల్లులో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పార్టీశ్రేణులు తరలివెళ్లాయి. ఖాజాగూడలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పటాకులు కాల్చి డప్పుల చప్పుళ్ల మధ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి సాయిబాబా సభకు వెళ్లడానికి ఏర్పాటు చేసిన బస్సులలో బయలుదేరారు. పార్టీ అధినేత కెసిఆర్ కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేశారు. ఓరుగల్లు సభకు తరలి వెళ్ళిన వారిలో గచ్చిబౌలి డివిజన్, కొండాపూర్ డివిజన్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# ఘనంగా శాశ్వత అమావాస్య అన్నదాన కార్యక్రమం





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, నవభూమి ప్రతినిధి :** మూసాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వినాయక మండపం వద్ద శాశ్వత అమావాస్య అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘ సభ్యుల ఆహ్వానానికి స్పందించి విచ్చేసిన రాజేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం సోదరులు రాజేశ్వరరావు చేతుల మీదగా అన్నదానాన్ని ప్రారంభించి, సుమారు 500 మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్రతినెలా నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ఎందరికో ఆకలి తీర్చడంలో పాల్గొంటున్న ఆర్యవైశ్య సోదరులకు రాజేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చంద్రశేఖర్ గుప్త, జి. కృష్ణమూర్తి గుప్త, బి. పూర్ణచంద్రరావు గుప్త, మంచాల శ్రీనివాసరావు గుప్త, పంచశీల శ్రీనివాస్ రావు, ఇలగల సాయిప్రసాద్, నువ్వుల లక్ష్మణ్, మంచాల శ్రీధర్, బిజ్జాల నాగేందర్, ఈరంటి నవీన్, సత్యనారాయణ, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ నాయకులు, కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, నవభూమి ప్రతినిధి :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రతినెల చివరి ఆదివారం జాతిని ఉద్దేశించి ప్రసంగించే 'మన్ కీ బాత్' కార్యక్రమం 121వ ఎపిసోడ్‌ను కూకట్‌పల్లి 121వ డివిజన్, బూత్ నెం.13లో బీజేపీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఒకటై వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ బలమైన సందేశం ఇచ్చారని, ప్రపంచం మొత్తం భారత్ పక్షంగా నిలిచిందని, ఐక్యతకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్ రావు, అర్షనపల్లి సూర్యారావు, సీనియర్ నేత జి.పాపారావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, కృష్ణప్రియ, ఫణీంద్ర శర్మ, సంతోష్ గుప్తా, మంజునాథ్, విశాల్ సాగర్, శేఖర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి
# ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తం

## ■ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, (నవభూమి ప్రతినిధి) :** సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా అదుకుంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని వివిధ డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 17 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ.7లక్షల 20 వేల రూపాయల విలువ గల చెక్కులను ఆదివారం కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని గొట్టుముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తో పాటు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లు పాల్గొని లబ్ధిదారులకు అట్టి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరుపేదల పాలిటా వరమన్నారు.



అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గోవింద్ గౌడ్, ఆర్. వాసు, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, రమణ, నరేందర్, బండి సుధ, జ్యోతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాందేవ్ రావు ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరం

## ■ సిటి, అల్ట్రా సౌండ్, ఎమ్మారై విభాగాలను ప్రారంభించిన బండి రమేష్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, (నవభూమి ప్రతినిధి) :** కూకట్పల్లి రాందేవ్ రావు ఆసుపత్రిలో ఆదివారం రాందేవ్ రావు హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు నేతృత్వంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జిహెచ్ఎంసి వర్కర్స్, శానిటేషన్ సిబ్బంది, ఆశ వర్కర్స్ కు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు రూ.10 లక్షల విలువైన మందులను 2500 మంది జీహెచ్ఎంసీ కార్మికులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై సిటి, అల్ట్రా సౌండ్, ఎమ్మారై విభాగాలను ప్రారంభించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఈసీజీ 2డి ఈ కో వార్డును ప్రారంభించారు.అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ మానవ



జీవితంలో వైద్యం అతి ఖరీదైన వ్యవహారంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో అతి తక్కువ ఖర్చుతో కొన్ని సందర్భాల్లో ఉచితంగానే వైద్యం చేసేందుకు ముందుకు వచ్చిన రా%శీ%దేవ్ ఆసుపత్రి యాజమాన్య సేవా దృక్పథం అభినందనీయమన్నారు. ఇటువం టి పెద్ద స్థాయి ఆరోగ్య శిబిరం నిర్వహించిన హాస్పిటల్ నిర్వహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, ప్రవీణ్, గోవింద్, రమణ, జ్యోతి, బండి సుధ, తదితరులు పాల్గొన్నారు

# కాశ్మీర్ ఉగ్రవాద దాడిని ఖండిస్తూ సంఘీభావ ర్యాలీ

## ■ కెపిహెచ్బి వాకర్స్ అండ్ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాడిలో మృతులందరికీ శ్రద్ధాంజలి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, నవభూమి ప్రతినిధి :** కాశ్మీర్ ఫహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఉగ్రవాదం నశించాలి అనే నినాదాలతో కె పి హెచ్ బి వాకర్స్ అండ్ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పొత్తూరు వేణుగోపాల్ చౌదరి ఆధ్వర్యంలో యోగా కుటుంబ సభ్యులు




పాల్గొని, ఫోరం మాల్ నుంచి 4వ ఫేస్ మీదుగా 5వ ఫేస్ పార్క్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా యోగా గురువు పొత్తూరు వేణుగోపాల్ చౌదరి మాట్లాడుతూ, ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ, ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వెంటనే పట్టుకుని కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. అనంతరం, దాడిలో మృతులందరికీ శ్రద్ధాంజలిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో కెపిహెచ్బి కాలనీ వాకర్స్ అండ్ యోగ అసోసియేషన్ సభ్యులు, శ్రీ జగన్ గురూజీ వారి శిష్యబృందం, ఫిఫ్త్ ఫేస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కట్టా నరసింహారావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## బందర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 27, నవభూమి ప్రతినిధి :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర బందర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ శివ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. బందర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ప్రజలకు తమ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. హాస్పిటల్ డాక్టర్స్ సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు

## మిస్ వరల్డ్ అందాల పోటీలను నిలిపివేయాలి

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన






**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 27:** మే 10 నుండి 31 వరకు హైదరాబాదు లో నిర్వహించనున్న మిస్ వరల్డ్ అందాల పోటీలను నిలిపివేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. ఆదివారంనాడు డిబిఎఫ్ అధ్వర్యంలో సితాఫల్ మండి అంబేద్కర్ విగ్రహనికి 18 వ వారం జ్ఞాన మాల వేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ ఆధునిక యగంలో స్త్రీల ను ఆటబొమ్మలుగా చూడటం సిగ్గు చేటన్నారు. మహిళల కు విద్య, ఉద్యోగాలలో, రాజకీయ కీయాలలో సమాన వాట ను కల్పించాలన్నారు. భారత రాజ్యాంగం పై అవగహన పెంపొందించుకొవాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు శారద, అనిత, పుష్పలు పాల్గొన్నారు.

# బండి వెనుక బండి, పదహారు బండ్లు

## శేరిలింగంపల్లిలో ఉప్పొంగిన బీఆర్ఎస్ నేతల ఉత్సాహం

- వివేకానంద నగర్ నుంచి భారీగా తరలి వెళ్లిన గులాబీ శ్రేణులు
- పార్టీ 25 వసంతాల శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు






**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, (నవభూమి ప్రతినిధి) :** బండి వెనుక బండి.. పదహారు బండ్లు శేరిలింగంపల్లిలో ఉప్పొంగిన ఉత్సాహంతో గులాబీ శ్రేణులు వరంగల్ బహిరంగ సభకు వివేకానంద నగర్ నుంచి భారీగా తరలి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల రజతోత్సవ సభ సందర్భంగా ఆదివారం మాధవరం నగర్ కాలనీలో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం డప్పుల వాయిద్యాలతో, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వందలాది మందితో సభకు బయలుదేరారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్ 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ సాధించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అభివృద్ధి కాంతి చూపలేదని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకతను మూటగట్టుకున్నదని విమర్శించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వాన్ని మళ్లీ ప్రాబల్యంలోకి తేవడం మనందరి బాధ్యత అని అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ నుంచి వందలాదిగా కార్యకర్తలు, ప్రజలు సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, టీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నాయకులు, విద్యార్థి విభాగం నేతలు, కేసీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాందేవ్‌రావు ఆసుపత్రి సేవా దృక్పథానికి మరో ముందడుగు

- ఫ్రంట్‌లైన్ వర్కర్స్‌కు ఉచిత మెగా వైద్య శిబిరం
- హాజరైన పలువురు రాజకీయ పార్టీల నాయకులు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, (నవభూమి ప్రతినిధి) :** సమాజానికి ఉత్తమ ఆరోగ్య సేవలు అందించడంలో ముందుండే రాందేవ్ రావు ఆసుపత్రి, మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. ఆదివారం కూకట్ పల్లి లోని రాం దేవ్ రావు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో జిహెచ్ఎంసి శానిటేషన్ వర్కర్స్ , ఆశ వర్కర్స్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 2000 మంది జిహెచ్ఎంసి సానిటరీ వర్కర్స్, 400 మంది ఆశ వర్కర్స్ పాల్గొని ఉచిత ఆరోగ్య పరీక్షల ప్రయోజనం పొందారు. ఒక్కొక్కరికి సుమారు రూ. 35,000 విలువైన ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. రాందేవ్ రావు ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. గైనకాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, ఫిజియోథెరపీ, డెర్మటాలజీ, డైటీషన్, పల్మనాలజీ, డెంటిస్ట్రీ, ఆఫ్థాల్మాలజీ విభాగాల్లో నిపుణులైన డాక్టర్ల వద్ద ఉచిత కన్సల్టేషన్స్ అందించారు. ఈ వైద్య శిబిరాన్ని జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రారంభించగా, ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మీ కమలాకర్ శాంపిల్ కలెక్షన్, కన్సల్టేషన్ విభాగాలను ప్రారంభించారు. సీటీ స్కాన్, అల్ట్రాసౌండ్, ఎం.ఆర్.ఐ విభాగాలను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ప్రారంభించగా, ఇతర ప్రముఖులు రవి కుమార్ యాదవ్ (ఐ సెంటర్), బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు (డెంటల్), గొట్టిముక్కల వెంకటేష్ (కార్డియాలజీ), శేరి సతీష్ రెడ్డి (లేబరేటరీ మెడిసిన్), అపూర్వ చౌహాన్ ( బిఎండి), విజిత్ వర్మ (న్యూరోపతి), రఘునాథ్ బాబు ( ఫైబ్రో స్కాన్) విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాందేవ్ రావు ఆసుపత్రి సేవా దృక్పదంతో మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.

రాందేవ్ రావు ఆసుపత్రి మేనేజ్మెంట్ సభ్యులు విక్రందేవ్ రావ్, మీరా రావ్, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్ లు మాట్లాడుతూ...సమాజానికి ఆరోగ్య సేవలు అందించడమే మా ధ్యేయమన్నారు. ఈ తరహా క్యాంపులతో ప్రతి వర్గానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం అని పేర్కొన్నారు. హాస్పిటల్ ఎండి డా. కె. కమలాకర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించిన ఈ క్యాంపును హాస్పిటల్ సీఈఓ డా. ఎన్. యోబు సందర్శించి, పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు.

# పేద ముస్లింల ప్రయోజనాలకే వక్ఫ్ బిల్లు సవరణ

- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 27 :** పేద ముస్లింల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును సవరించిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్, సత్తుపల్లి ఇంచార్జ్ నంబూరు రామలింగేశ్వరావు అధ్యక్షతన మేధావులతో సమావేశం నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు పై జనజాగన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ కొందరు ముస్లిం పెద్దలకి ప్రస్తుతం ఉన్న వక్ఫ్ ప్రయోజనాలు చేకూర్చోందన్నారు. పేద ముస్లింలు వారి మాయలో ఉన్నారన్నారు. ముస్లిం సోదరులు బిల్లును పూర్తిగా అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, వక్ఫ్ బిల్లు జిల్లా కో కన్వీనర్ రాజేష్ గుప్తా, ప్రముఖ న్యాయవాది కొండపల్లి విజయ్ కుమార్, సోమరాజు రామప్పలు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు.

# సీఎం రేవంత్ రెడ్డి వల్లనే మాదిగలకు 9 శాతం రిజర్వేషన్

## మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి



**మేడ్చల్- ఏప్రిల్ 27:(నవభూమి ప్రతినిధి)-** సిఎం రేవంత్ రెడ్డి వల్లనే మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ వచ్చిందని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు, మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరు పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సహచర మంత్రులు అందరూ కలిసి మాదిగలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తొమ్మిది శాతం రిజర్వేషన్ ఇచ్చే విధంగా కృషి చేశారన్నారు, వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లుఆయనపేర్కొన్నారు.మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు కాంగ్రెస్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, కావలి చిన్నయ్య ముదిరాజ్, మీసాల మల్లేష్, కుండ ప్రవీణ్ కుమార్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండాను ఎగుర వేసిన బిఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్ ,- ఏప్రిల్ 27:(నవభూమి ప్రతినిధి)-** మేడ్చల్ మండలం శ్రీరంగావరంలో బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా జెండా పండుగను నిర్వహించారు. గ్రామ కూడల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బాల్ రాజ్ ముదిరాజ్, రాజు రెడ్డి మాధవరెడ్డి రంగారెడ్డి సిహెచ్ రాములు యాదయ్య ముదిరాజ్, రవి ముదిరాజ్బాలకృష్ణనాయి,బిక్షపతి,సాయిబాబా, వినోద్ ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వరంగల్ లో జరిగిన కేసీఆర్ బహిరంగ సభకు తరలి వెళ్లారు.



**రంగారెడ్డి నగర్ డి విజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో చలో వరంగల్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు**
**నవభూమి/ కుత్బుల్లాపూర్**




# ప్రజా చైతన్యం హక్కుల రక్షణ కోసమే జ్ఞానమాల

- **లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు అస శ్రీరాములు**
- **ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**
- **దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్**








**కంటోన్మెంట్ ,అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 27 :** ప్రజా చైతన్యం హక్కుల రక్షణ కోసమే జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని లోతుకుంట జ్ఞానమాల కమిటీ వ్యవస్థాపక సభ్యులు అస శ్రీరాములు చెప్పారు. ప్రజలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కుల పట్ల అన్ని స్థాయిల్లో అవగాహన కల్పించడం కోసం వారి వారి హక్కులను గుర్తు చేయడం కోసమే జ్ఞానమాల కార్యక్రమాన్ని అనేక ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారని వివరించారు. జ్ఞానమాల నిర్వహించడం వల్ల మహనీయుల విగ్రహాలు ఉన్నచోట రక్షణ ఉంటుందని దానివల్ల అనేక రకాల సందర్భాల్లో కొంతమంది సంఘ విద్రోహసక్తులు స్వార్ధపరులు మహనీయుల విగ్రహాల పైన దాడులు జరుగుతున్నారని చెప్పారు. ప్రతివారం జ్ఞానమాల నిర్వహించడం వల్ల సంబంధిత విగ్రహ ప్రాంతంలో ఎవరు దాడులు చేసే అవకాశం లేకుండా పోతుందని మహనీయుల విగ్రహం ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన వారే బాధ్యత తీసుకొని రక్షించుకోవాలని చెప్పారు. విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటేనే హక్కులు అధికారాలు సమానత్వం సామాజిక న్యాయాలు గుర్తుకొస్తాయని వాటిని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత ఉందని . ప్రతి మహనీయుల విగ్రహం ఉన్నచోట పేద బడుగు బలైన వర్గాలవారు వారం వారం సమయం కేటాయించి మహనీయుల సేవలను గుర్తుచేసుకొని వారి అడుగుజాడల్లో నడవడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి సామాజిక హక్కులు కల్పించిన మహానుభావుడు విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ చెప్పారు. ప్రజాస్వామ్యం ముసుగులో నేటి ప్రభుత్వాలు హక్కులను కాలరాశి పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను దూరం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేద బడుగు వర్గాలు ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జ్ఞానమాల కమిటీ సభ్యులు అస శ్రావణ్ కుమారులు పాల్గొన్నారు.

**యాప్రాల్లో 69 వ వారం జ్ఞానమాల**

ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి 69 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు రాచ దయానంద్ చిర్ర రాజలింగం బుర్కా కృష్ణ ఏపీ బాబు ఆలూరి రామచందర్ అధ్యక్షుడు చిర మహేష్ కుమార్ సెక్రటరీ బుర్కా ప్రేమ్ కుమార్ ట్రెజరర్ కే బాలయ్య సభ్యులు ఎగుడా ప్రవీణ్ కుమార్ ఎర్రోళ్ల భాస్కరరావు, ఆలూరి నగేష్ ,ఎం నర్సింగరావు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, గాలం కృష్ణ, రమేష్ ,వై మహేందర్ ఆర్ ఓం ప్రకాష్ , కీసరి బాలకృష్ణ, రాము, మహిళా సభ్యులు శాలిని పి నవనీత పి. సుగుణ, ఆ ర్.రమ్యకృష్ణ డి.విజయలక్ష్మి డి.నవ్య మున్నగు వారు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వారందరికీ సంఘము తరపున ధన్యవాదములు తెలిపారు.

**కౌకూర్‌లో 66 వ వారం జ్ఞానమాల**

ఆదివారం మచ్చ బొల్లారం133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 66వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహిళా అంబేద్కర్వాది నాయకురాళ్ళు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ .దొంతు లక్ష్మీబాయి హచ్ మంగా. జి నాగమణి. మహనీయులకు పూలమాల అలంకరణ చేయగా. సీనియర్ అంబేద్కర్ వాది డిఎం శ్యామ్ రావు. దళిత రత్న పి తిరుపతిరావు.( జేబీఎస్) జిల్లా అధ్యక్షులు దళిత రత్న పోతరాజు శ్రీనివాస్. ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల నరసింహ. కోశాధికారి మేకల రమేష్. బత్తుల దుర్గా దాస్. తుమ్మల నర్సింగరావు. వై రవి. రవి కామ్లే. శ్రవణ్ .విరన్. మొదలగు వారు పాల్గొని. జై భీమ్ నాధాలతో ఘనంగా నివాళులు అర్పించారు

# భౌరంపేట్‌లో దాహం..దాహం

- **వాటర్ ట్యాంక్ నిర్మాణం రెండు సంవత్సరాలైనా ప్రారంభానికి నోచుకోలేదు**
- **ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంగా మూలంగా మంచినీటి సమస్య**
- **బిల్లులు చెల్లిస్తున్నా- మంచినీళ్లు పత్తాలేవ్**
- **వాటర్ వర్క్స్ అధికారులు స్పందించక పోతే కార్యాలయాన్ని ముట్టడిస్తాం**








**కుత్బుల్లాపూర్ - ఎప్రిల్ 27:(నవభూమి ప్రతినిధి)** - దుండిగల్ మున్సిపల్ పరిధిలోని భౌరంఫేట్ లో గత ప్రభుత్వ హయాంలో వాటర్ లు నిర్మాణం పూర్తి అయ్యి రెండు సంవత్సరాలౌతుంది. ప్రభుత్వ అలక్ష్యం - వాటర్ వర్క్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.

బౌరంపేట్ గ్రామంలో మంచి నీటి కోసం సమస్య తీవ్రంగా ఉంది. బిందెడు నీటి కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వాటర్ వర్క్ అధికారులు స్పందించడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు మాజీ కౌన్సిలర్ బాలమణి కృష్ణారెడ్డి, వారం క్రితం మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్వర్యంలో వినతిపత్రాలు అందజేసిన నిమ్మకు నీరెత్తన్నట్టు వాటర్ బోర్డు అధికారులు వ్యవహరిస్తారని ఆందో నా మొండి పడుతున్నారు. బోర్ల నుండి వచ్చే పాత లైన్లు ఐన పునరుద్ధరణ చేయండి లేదా మిషన్ భగీరథ నుండి ఐన పంపిణీ చేయండి కానీ ఏది లేకుండా ఇలా నీటికోసం ఎన్ని రోజులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని లేని పక్షంలో వాటర్ వర్క్స్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు

## పహల్గాం దాడిలో మృతిచెందిన వారికి, నివాళులర్పించిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 27:(నవభూమి ప్రతినిధి)** ప్రతి దేవాలయం తరపున సనాతన ధర్మ రక్షణ దళం ఏర్పాటు అనివార్యం మని గోగులపాటి కృష్ణమోహన్ పహల్గాంలో జరిగిన హేయమైన ఉగ్రదాడి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో దీపాలను ప్రదర్శిస్తూ శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన ఈ పిరికిపంద ఉగ్రదాడికి పాకిస్తానే సూత్రధారి అని, దేశంలో ఉద్రిక్త పరిస్థితులను సృష్టించేందుకే హిందూ యాత్రికులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, సంయమనంతో ఉండాలని ఆయన సూచించారు. ప్రతి దేవాలయంలో ఆయా దేవతల ప్రీతిరోజున సాయంత్రం పిల్లలు పెద్దలు పాల్గొనేలా బజన, కోలాటం లాంటి కార్యక్రమాలు చేపట్టి దేవాలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ఆయన అర్చక పురోహితులకు సూచించారు. ప్రతి దేవాలయం తరపున సనాతన ధర్మ రక్షణ దళం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు సర్వేపల్లి రమేష్ కుమార్, సుబ్రహ్మణ్యం స్వామి, హరి రాఘవేంద్ర, గీతా శ్రీధరాచార్యులు, రాచపూడి ప్రభాకర్, హనుమంతరాయ శర్మ, గురజాడ రంగారావు, హైమ శివభాస్కర్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, సుబ్బలక్ష్మి, సూర్యసుందరి, తదితరులు పాల్గొన్నారు

## కపాడి అపార్ట్మెంట్ వాచ్మ్యేన్‌పై దాడి

### దాడిచేసిన పిల్లలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 27: (నవభూమి ప్రతినిధి)** కాలనీలో కాపాడి అపార్ట్మెంట్ వాచ్మెన్ మీద ఎన్టీఆర్ నగర్ పిల్లలు దాడి చేయడం, రోడ్డుపై కొట్లాట ఆపినా ఆగకపోతే బాచుపల్లి సిఐ కి ఫోన్ చేసి పోలీసులు పిలిపించి, కొందరిని పట్టుకోవడం జరిగింది. కాలనీలో ఇలాంటి దాడులతో ప్రశాంత వాతావరణాన్ని చెడగొడితే ఊరుకునే ప్రసక్తే లేదు

## పహల్గాంలో ఉగ్రదాడి ఘటనపై కూకట్‌పల్లిలో కాంగ్రెస్ క్యాండిల్ ర్యాలీ





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, నవభూమి ప్రతినిధి :** పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి నివాళు లర్పిస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. బోయిన్పల్లి అంబేద్కర్ విగ్రహం నుంచి దుబాయ్ గేట్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ, టెర్రరిజాన్ని కూకటి వేళ్లతో సహా రూపుమాపాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేడే కార్యక్రమాలను జయప్రదం చేయండి

### ■ ఏఐటీయూసీ మేడే పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 27:(నవభూమి ప్రతినిధి)** ష్పాపూర్ నగర్ హమాలీ అడ్డ వద్ద నేడు 139 వ మేడే దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని కార్మికులందరూ మేడే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ మే డే పోస్టర్ ఆవిష్కరణను చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే స్వామి నేతృత్వం వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచమంతా కార్మికులు జరుపుకునే ఏకైక దినోత్సవం మేడే దినోత్సవం అని నేడు ప్రపంచంలోనైనా, భారతదేశంలో నైనా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని, పనిచేసే ప్రదేశంలో సమానత్వాన్ని, కనీస వేతనాలు, పొందుతున్నారంటే అది ఆనాడు కంపెనీ యాజమాన్యాలకు వ్యతిరేకంగ, చికాగో నగరంలో 16 గంటల ఉన్న పని దినాన్ని తగ్గించాలని కోరుతూ చేసిన పోరాటం వల్లనే నేడు కార్మికులు ఇప్పుడున్న హక్కులను పొందారని కానీ నేటి పాలకులు పనిగంటల దినాన్ని తగ్గించి కార్మికుల పైన పని ఒత్తిడిని పెంచి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మేడే స్ఫూర్తితో ఇప్పుడున్న కార్మికులందరూ ఐక్యమత్యంగా కలిసి కార్మికుల యొక్క హక్కుల గురించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ మేడే దినోత్సవ యొక్క స్ఫూర్తిని వక్రీకరిస్తూ కార్మికులు తిరిగి బానిసత్వ యుగంలో నడిచిన కులవృత్తులను పెంచి పోషిస్తున్నాయని దీనివల్ల ప్రజల మధ్య అసమానతలు పెరిగే ప్రమాదం ఉందని దీనిని కార్మిక లోకం గ్రహించి మేడే స్ఫూర్తిని ప్రజలందరికీ తెలియజేసేలా మేడే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహా రెడ్డి ఏఐటీయూసీ నాయకులు గుర్రప్ప, శేఖర్ రెడ్డి, జార్జ్, మహేష్, కే శ్రీనివాస్, రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ ఆసుపత్రి రోగులకు అందిస్తున్న సేవలు హర్షణీయం

### ■ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి





**కూకట్ పల్లి, ఏప్రిల్ 27, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి ప్రాంతంలో రోగులకు విశేష సేవలు అందిస్తున్న రాందేవ్ ఆసుపత్రి సేవలు హర్షణీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం రాందేవ్ ఆసుపత్రిలో మున్సిపల్ కార్మికులకు నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్కానింగ్ విభాగాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాందేవ్ ఆసుపత్రి రోగులకు సేవలు అందిస్తూనే...సమాజానికి సేవలు అందిస్తున్న జర్నలిస్టులు, పోలీసులతో పాటు మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగాల నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. సమాజ హితానికి కృషి చేస్తున్న రాందేవ్ ఆసుపత్రి వైద్య సారథులు డాక్టర్ కమలాకర్ రావు, సీఈవో డాక్టర్ యోబు లతోపాటు వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ మేకల మైఖేల్, కెపిహెచ్ బీ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, కొమ్ము బాబు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, పాల్గొన్నారు

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### ■ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 27:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతగానో దోహదపడుతోందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 12 మందికి వైద్య సహాయం నిమిత్తం మంజూరైన రూ.5.95 లక్షల చెక్కులను నియోజకవర్గ నాయకులతో కలిసి పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమమే లక్ష్యంగా ప్రజలకు మేలు జరిగేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్, ఉరిటి వెంకట్రావు, వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, శేఖర్ ముదిరాజ్, కనకమామిడి నరేంద్ర గౌడ్, డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి, మహమ్మద్ జహంగీర్, అలీ, బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి, మండల మహిళ అధ్యక్షురాలు కె.సునీత ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు మల్లెల జయ, పార్వతి, శాంత, తన్వీర్ బేగం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లిలో బండి రమేష్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం






**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, నవభూమి ప్రతినిధి :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో బోయిన్పల్లి బస్టాప్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్త ఉస్మా షకీరాతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నానికీ తాము ససేమిరా ఒప్పుకోమని రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎం ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ సెల్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో మద్దతు తెలుపడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఓల్డ్ సిటీ మున్నూరు కాపు సంఘం రిజిస్టర్ బాడీ 8759/2000 కార్యాలయం ఆపోజిట్ ధనరాజ్ ఫంక్షన్ హాల్ ఉప్పుగూడ హైదరాబాద్

**ఖైరతాబాద్ ఏప్రిల్ 27 (నవభూమి ప్రతినిధి)–:** ఓల్డ్ సిటీ మున్నూరు కాపు సంఘం రిజిస్టర్ బాడీ 8759/2000 కార్యాలయం ఆపోజిట్ ధనరాజ్ ఫంక్షన్ హాల్ ఉప్పుగూడ హైదరాబాద్ మున్నూరు కాపు కుల సభ్యులకు అందరికీ తెలియజేయడమేమనగా శనివారం ఏప్రిల్ 26వ 2025 తేదీ సాయంత్రం 6 గంటలకు శివ పార్వతి ఫంక్షన్ హాల్లో కుల సోదరుల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం అయినది. దీనికి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ నుండి కొంతం సురేష్ బాబు కె ఎస్ ఆనంద్ రావు , బీరం శ్రీనివాస్ రావు, పాత నగర మున్నూరు కాపు సంఘము సలహాదారుడు కావేటి గోవింద్ రాజ్ అధ్యక్షతన ఈ సభ జరగడం అయినది. ఈ సభకు 146 కుల సభ్యులు హాజరయ్యారు ఈ సభలో గత రెండు నెలలుగా జరుగుతున్నటువంటి విషయాలను సభకు వచ్చిన పెద్దలందరూ సవివరంగా వివరించారు తరువాత కుల సభ్యులందరూ ఏకగ్రీవంగా శ్రీ ఆర్య దత్తు ని పాత బస్తీ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుని గా , గడ్డి పాంచ జన్యం నీ ప్రధాన కార్యదర్శి గాను , పొన్న బాలరాజు ని కోశాధికారిగాను, వరాల ప్రసాద్ ని ఈసీ మెంబర్ గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్స్, సెక్రటరీలు సలహాదారులను కూడా ఎన్నుకోవడం జరిగింది.



# ఉగ్ర దాడులను ముక్తకంఠంతో ఖండించండి

■ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్





**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 27:(నవభూమి ప్రతినిధి)** కాశ్మీర్ పేహాల్గాంలో పాక్ ఉగ్రవాదులు జరిపిన దాడులను ఖండిస్తూ, దాడిలో అమరులైన వారికి సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాకిస్తాన్ప్రోత్సహిస్తున్నటువంటి ఉగ్రవాద చర్యల వల్ల ఉగ్రవాదులు కాశ్మీర్లోని పెహల్గాంలో సృష్టించిన మారణ హెూమం క్షమించరాదని భారతదేశం లోని అన్ని రాజకీయ పార్టీలు ఈ చర్యలను ఖండించాలని, యూనియన్ ప్రభుత్వం ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని తుదముట్టించాలని డిమాండ్ చేస్తూ ఉగ్రవాద కాల్పులలో అమరులైన వారికి సిపిఐ తరఫున నివాళులు అర్పిస్తున్నామని, ఇలాంటి ఘటన భవిష్యత్తులో పునరావృతం కాకుండా బిజెపి అలాగే దేశ ప్రధాని, హెూం మంత్రి సభలలో మైకుల ముందు గట్టిగా మాట్లాడడమే కాకుండా చేతలలో చూపెట్టాలని ఈ దుశ్చర్య ముమ్మాటికి భద్రత లోపాన్ని సూచిస్తుందని ఇప్పటికైనా బిజెపి నాయకులు మత రాజకీయాన్ని పక్కనపెట్టి దేశసార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని, సైనికుల కొరతను తీర్చి సైనికుల సంఖ్యను పెంచాలని, భారతదేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండి ఈ ఉగ్రదాడులను ఖండించాలని, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి దాడులు పునారోవృతం కాకుండా స్పష్టమైన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాశ్మీర్ అనేది భారతదేశంలో అంతర్భాగమని దానిని ఎవరు విడదీయలేరని భారతదేశం ఉన్నంత రోజులు కాశ్మీర్ కూడా ఉంటుందని మతరాజకీయాల వల్లనే ఇంత విద్వేషం పెరిగిపోతుందని కాబట్టి రాజకీయ నాయకులు మత రాజకీయాలను మత విద్వేషాలను పెంచే ఆలోచనలను మానుకొని దేశ ప్రజలందరూ ఒక్కరే అని చూపే విధంగా చర్యలు చేపట్టాలని దానికి కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు సహకారాలు అందిస్తూ ప్రజలలో మత, ప్రాంత, కుల అనే విభేదాలు లేకుండా అందరూ సమానమేన ని భావిస్తూ పనిచేస్తుందని, ప్రభుత్వాలు కూడా ఈ విధమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గోడిమీడియా అలాగే కొన్ని యూట్యూబ్ ఛానల్ అబద్ధపు ప్రచారాన్ని మానుకొని ప్రజలకు నిజమైన వార్తలను అందించి ప్రజల్లో భయం ఉందా లేకుండా చూసే బాధ్యత నైతిక హక్కు నిర్వాహకుల పైన ఉన్నదని ఇది ఒక మతం పైన చేసిన దాడిగా కాకుండా మొత్తం భారతదేశం పైన చేసిన దాడిగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, రాములు, కే వెంకటేష్, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, యువజన సమైక్య కార్యదర్శి వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, నరసింహ, శ్రీకాంత్, సామెల్, రవి, యాదయ్య, ఆశప్ప, సత్యనారాయణ, జంబు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

■ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

■ మద్దుల శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్ – ఏప్రిల్ 27: (నవభూమి ప్రతినిధి)** బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నేత, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా గుండ్ల పోచంపల్లి లోని మినీ ట్యాంక్ బండ్ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే ప్రజల మన్నలను కోల్పోయిందని దుయ్యబట్టారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నే కోరుకుంటున్నారని, పదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాష్ట్రాన్ని దివాలా తీస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒకటి రెండు తప్ప మిగతా వాటిని పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్లు అమరం హేమంత్ రెడ్డి, అమరం జైపాల్ రెడ్డి, బేరి బాలరాజ్, పెంటయ్య, మాజీ ఎంపీపీ జగన్ రెడ్డి మాజీ సర్పంచులు రాగ జ్యోతి, గణేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్యసేవలు అభినందనీయం

■ పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

■ శిరీష నర్సింగ్ హెూంలో క్యాన్సర్ పరీక్షలు






**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 27:** పేదలకు ఉచితంగా క్యాన్సర్, వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఎంక్లేవ్ రోడ్డులో గల శిరీష నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్, ఉచిత మెగా మెడికల్ క్యాంపును కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేద, ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం శుభపరిణామం అని తెలియచేసారు. క్యాన్సర్ రోగాన్ని ప్రాథమిక దశలో గుర్తించి సరైన వైద్యం అందిస్తే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వైద్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ఆసుపత్రి నిర్వాహకులైన డాక్టర్ కిరణ్, డాక్టర్ శిరీషలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఎంవి ప్రసాద్, బిట్ల శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ జి.కిరణ్, డాక్టర్ గంగ శిరీషలతో పాటు ఇతర వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఓరుగల్లు దద్దరిల్లేలా కదనోత్సాహంతో కదిలిన గులాబీ దండు

- ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకల సందర్భంగా వాడవాడలా ఎగిరిన గులాబీ జెండా
- యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,
- గులాబీమయంగా మారిన వరంగల్, ఎల్కతుర్తి

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 27:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటె లక్ష్యంగా 2001 సంవత్సరంలో ఏర్పాటై అవిశ్రాంత పోరాటపటిమతో ఎన్నో త్యాగాలు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను తీర్చిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఆధ్వర్యంలో వరంగల్ ఎల్కతుర్తి వేదికగా నిర్వహిస్తున్న "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అంతకుముందు జిహెచ్ఎంసి పరిధిలోని గాజుల రామారం, జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్, చింతల్, సూరారం, సుభాష్ నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ల పరిధిలోని ఆయా కాలనీలలో డివిజన్ కార్పొరేటర్లు, అధ్యక్షులు, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఛలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు బయల్దేరి వెళ్ళారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆయా కాలనీలలో, కొంపల్లి % డ% దుండిగల్ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలకు బయల్దేరి వెళ్ళారు. అంతకు ముందు రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆయా కాలనీలు, బస్తీలలో ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతను ప్రశ్నిస్తూ నాటి ప్రభుత్వాల చిన్న చూపును తిప్పికొడుతూ 2001లో తెలంగాణ జాతిపిత, మన అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ మలిదశ ఉద్యమంలో కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి చెంది స్వర్ణ యుగాన్ని గుర్తు చేసిందని, బం తెలంగాణలో మేము భాగస్వాములు అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని, వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు కేవలం బిఆర్ఎస్ పార్టీకే కాదని, తెలంగాణ ప్రజలందరికీ వేడుకల సమయమేనని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగమైతే, గత 16 నెలల కాంగ్రెస్ పాలన రాతియుగాన్ని తలపిస్తుందన్నారు.గులాబీ జెండా ఎగిరింది. కేసీఆర్ సైన్యం కదిలింది

ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం ప్రధాన చౌరస్తాలో ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాదిగ చైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ జెండాను పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా 2001 సంవత్సరంలో తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ ఆ తర్వాత ఎన్నో ఆటుపోట్లు, త్యాగాల నడుమ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బం తెలంగాణగా మార్చిన మహానేత, మన నాయకులు కేసీఆర్ ని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధికై బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు. అనంతరం చలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకై ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, మాదిగ చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. బలరాం, సభ్యులు జి.రాజేష్, ఏ.శ్రీనివాస్, కె.గోపాల్, ఏ.శ్రీనివాస్, శ్రీకాంత్, ఏ.యాదగిరి, జి.యాదగిరి, పోహన్న, అంజి, ఉమేష్ యాదవ్, మహా నగర్ ఈస్ట్ ప్రెసిడెంట్ ఎన్.కుమార్, బోలా శంకర్ నగర్ సభ్యులు సి.నారాయణ, నాగరాజు, మధు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్ది మల్లేశం, మురళీ గౌడ్, నరహరి గౌడ్, నాగేష్, లక్ష్మణా చారి, ప్రభాకర్, బిక్షపతి గౌడ్, గోపాల కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..గులాబీమయమైన కుత్బుల్లాపూర్.ఓరుగల్లు







దద్దరిల్లేలా కదనోత్సాహంతో కదిలిన గులాబీ దండు.

ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని వాడవాడలా ఎగిరిన గులాబీ జెండా. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటె లక్ష్యంగా 2001 సంవత్సరంలో ఏర్పాటై అవిశ్రాంత పోరాటపటిమతో ఎన్నో త్యాగాలు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను తీర్చిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఆధ్వర్యంలో వరంగల్ ఎల్కతుర్తి వేదికగా నిర్వహిస్తున్న "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ,ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అంతకుముందు జిహెచ్ఎంసి పరిధిలోని గాజుల రామారం, జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్, చింతల్, సూరారం, సుభాష్ నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ల పరిధిలోని ఆయా కాలనీలలో డివిజన్ కార్పొరేటర్లు, అధ్యక్షులు, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఛలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు బయల్దేరి వెళ్ళారు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆయా కాలనీలలో, కొంపల్లి దుండిగల్ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలకు బయల్దేరి వెళ్ళారు. అంతకు ముందు రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆయా కాలనీలు, బస్తీలలో ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతను ప్రశ్నిస్తూ నాటి ప్రభుత్వాల చిన్న చూపును తిప్పికొడుతూ 2001లో తెలంగాణ జాతిపిత, మన అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ మలిదశ ఉద్యమంలో కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి చెంది స్వర్ణ యుగాన్ని గుర్తు చేసిందని, బం తెలంగాణలో మేము భాగస్వాములు అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని, వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు కేవలం బిఆర్ఎస్ పార్టీకే కాదని, తెలంగాణ ప్రజలందరికీ వేడుకల సమయమేనని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగమైతే, గత 16 నెలల కాంగ్రెస్ పాలన రాతియుగాన్ని తలపిస్తుందన్నారు.ఛలో వరంగల్" సభ విజయవంతం కావాలని కోరుతూ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ,









ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజ్ ఈరోజు వరంగల్ లోని ఎల్కతుర్తి లో నిర్వహించే బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించనున్న "ఛలో వరంగల్" బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు విజయవంతం కావాలని కోరుతూ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు.ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలకు బయలుదేరి వెళ్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని వరంగల్ లోని ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న "ఛలో వరంగల్" భారీ బహిరంగ సభకు బయలుదేరివెళ్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. అనంతరం "ఛలో వరంగల్"రజతోత్సవ వేడుకలు జయప్రదం కావాలని కోరుతూ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ౹౹ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణే ఎజెండాగా నిలిచి

# గెలిచిన బిఆర్ఎస్ పార్టీ :ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు















**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు కార్యాలయంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అనంతరం శంభీపూర్ లో గండిమైసమ్మ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ, తెలంగాణను సాధించిన పార్టీ, పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణే జెండాగా తెలంగాణే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ లి ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించాబోయే లిబిఆర్ఎస్ పార్టీ రాజాతోత్సవలి బహిరంగ సభకు కలిసి కట్టుగా బయలు దేరిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజ ముదిరాజ్, కాసాని సుధాకర్, రవి కిరణ్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, మాజీ కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం ప్రజాప్రతినిధులతో కలిసి ప్రగతి నగర్, బాచుపల్లి, నిజాంపేట్ లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, సభకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు,యువనాయకులు,తదితరులు పాల్గొన్నారు.ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణే జెండాగా తెలంగాణే ఏజండాగా నిలిచి గెలిచిన పార్టీ మన బిఆర్ఎస్ పార్టీ - కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీగండిమైసమ్మలోనీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ గార్ల ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు.. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వరంగల్ బీఆర్ఎస్ సభకు భారీ కాన్వాయ్ లో బయలదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ, తెలంగాణను సాధించిన పార్టీ, పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణే జెండాగా తెలంగాణే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగిరింది.కేసీఆర్ సైన్యం కదిలింది.ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం ప్రధాన చౌరస్తాలో ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాదిగ చైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ జెండాను పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎగురవేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా 2001 సంవత్సరంలో తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ ఆ తర్వాత ఎన్నో ఆటుపోట్లు, త్యాగాల నడుమ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బం తెలంగాణగా మార్చిన మహానేత, మన నాయకులు కేసీఆర్ ని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధికై బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు. అనంతరం చలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకై ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, మాదిగ చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. బలరాం, సభ్యులు జి.రాజేష్, ఏ.శ్రీనివాస్, కె.గోపాల్, ఏ.శ్రీనివాస్, శ్రీకాంత్, ఏ.యాదగిరి, జి.యాదగిరి, పోహన్న, అంజి, ఉమేష్ యాదవ్, మహా నగర్ ఈస్ట్ ప్రెసిడెంట్ ఎన్.కుమార్, బోలా శంకర్ నగర్ సభ్యులు సి.నారాయణ, నాగరాజు, మధు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్ది మల్లేశం, మురళీ గౌడ్, నరహరి గౌడ్, నాగేష్, లక్ష్మణా చారి, ప్రభాకర్, బిక్షపతి గౌడ్, గోపాల కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..రజతోత్సవ సభ" సందర్భంగా చింతల్ డివిజన్ లో గల వల్లభాయ్ పటేల్ నగర్,రోడమేస్త్రీ నగర్,వివేకానంద నగర్,ఎన్ఎల్బి నగర్,రంగా నగర్,చంద్రా నగర్,భగత్ సింగ్ నగర్ లలోడివిజన్ సీనియర్ నాయకులతోకలిసి బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి వరంగల్ సభ కు బయలు దేరిన కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ లి ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించాబోయే బిఆర్ఎస్ పార్టీ రాజాతోత్సవ బహిరంగ సభకు కలిసి కట్టుగా బయలు దేరిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజ ముదిరాజ్, కాసాని సుధాకర్, రవి కిరణ్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, మాజీ కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం ప్రజాప్రతినిధులతో కలిసి ప్రగతి నగర్, బాచుపల్లి, నిజాంపేట్ లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, సభకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు,యువనాయకులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సభతో ప్రభుత్వం లో వణుకు పుట్టాలి కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిరండి..కదలిరండిబిఆర్ఎస్ శ్రేణులారాకదలిరండి.స్వరాష్ట్ర సాధనతోనే అభివృద్ధి - ప్రజా సంక్షేమం సాధ్యమని నమ్మి 2001 సంవత్సరంలో ప్రారంభమైన బిఆర్ఎస్ ప్రస్థానంనేటితో 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా ఎల్కతుర్తి నందు తెలంగాణ జాతిపిత, పెద్దలు కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ఛలో వరంగల్" సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు బయల్దేరారు.ఉదయం 8 గంటల నుండి డివిజన్ల పరిధిలోని కృషి కాలనీ, శ్రీను బస్తీ, జై సంతోష్ నగర్ విధ కాలనీలలో జెండాల ఆవిష్కరణ చేసిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ తో బస్సుల్లో సభాస్థలికి బయల్దేరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట వివిధ కాలనీ నాయకులు సంక్షేమ సంఘ అధ్యక్షులు, మన్నే రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి, శివాజీ, విజయ్, జహంగీర్, సంఘమెష్, పకిరా, సంతోష్ గౌడ్ తదితరులు ఉన్నారు.ప్రతీ తెలంగాణ పౌరుడికి అండ తెలంగాణజెండా.భౌరంపేట్ లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సర రజతోత్సవ వేడుకలుజెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో ఇందిరమ్మ కాలనీ లో పార్టీ రజతోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఈరోజు జండాను నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధనకై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ ని స్థాపించి అనేక ఆటుపోట్లకు గురై, అనిర్విరామంగా కృషి చేసి, ఎన్నో పోరాటాలను నడిపించి తెలంగాణ ను సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణను 10 సంవత్సరాలు అభివృద్ధి పథంలో నడిపి, అనేకానేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. ఏ ప్రాంతీయ పార్టీకి లేని అత్యధిక కార్యకర్తల సంఖ్యా బలం కలిగిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

